జాతీయ జెండాకు వందనం చేస్తున్న బీఆర్ఎస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజేశ్వర్ రెడ్డి

బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో జెండావిష్కరించి గౌరవ వందనం చేస్తున్న సబ్ కలెక్టర్ వికాస్ మహతో

బోధన్‌లో జిల్లా అదనపు ఐడో న్యాయమూర్తి రవికుమార్..

ఆర్మూర్ కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి నసీం సుల్తానా..

101 అడుగుల ఎత్తైన జాతీయజెండాను ఆవిష్కరించిన అనంతరం వందనం చేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, ప్రముఖులు

జిల్లా కేంద్రంలో కోర్టు ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా జడ్జి సునీత కుంచాల

నిజామాబాద్‌లో పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

రెపరెపలాడిన ముప్వన్నెల జెండా

ఊరూరా గణతంత్ర దినోత్సవ వేడుకలు.. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అధికారులు, నాయకులు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, జనవరి 26: భారత గణతంత్ర దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, పార్టీ కార్యాలయాలు, ప్రధాన కూడళ్ల వద్ద మూడురంగుల జెండాను అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ఎగురవేశారు.

జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ, భూపతిరెడ్డి, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, ట్రెయినీ కలెక్టర్ సంకేత్, డీఎఫ్‌వో వికాస్‌మీనా, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, మానాల మోహన్‌రెడ్డి, గడుగు గంగాధర్, డీసీపీ బస్వారెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. జడ్పీ, కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ముప్వన్నెల జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ జెండాను ఎగురవేయగా.. మేయర్ దండు నీతూకిరణ్ శేఖర్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, అడిషనల్ కమిషనర్ శంకర్, డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్, మున్సిపల్ ఇంజినీర్ మురళి పాల్గొన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ జెండాను ఎగురవేశారు. అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, కలెక్టరేట్ ఏవో ప్రశాంత్ పాల్గొన్నారు. నగరంలోని కాకతీయ, విశ్వవికాస్, ఆర్‌బీవీఆర్‌ఆర్, అభ్యాస స్కూల్, విజయ్ హైస్కూల్ విద్యార్థులు దేశభక్తి పాటలతోపాటు, జానపద నృత్యాలు చేశారు. విద్యార్థులకు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. పోలీస్ కార్యాలయంలో అదనపు కమిషనర్ ఆఫ్ పోలీస్(అడ్మిన్) జి.బస్వారెడ్డి, ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో అదనపు డీసీపీ రామచందర్ రావు, సీపీ క్యాంప్ కార్యాలయంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ శ్రీనివాస్ రావు, డీఐజీ జోన్-2 క్యాంప్ కార్యాలయంలో మేనేజర్ టి.రాజాప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. కోర్టు ఆవరణలో జిల్లా జడ్జి సునీత కుంచాల జెండాను ఎగురవేసిన అనంతరం పోటీల్లో గెలుపొందిన న్యాయవాదులకు బహుమతులను అందజేశారు. బాల్కొండ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆవిష్కరించారు. బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకట నారాయణ, న్యాయస్థానంలో జిల్లా అదనపు ఐడో న్యాయమూర్తి రవికుమార్ జెండాను ఎగురవేశారు. ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ శ్రీనివాస్, మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయంలో ఎంవీఐ డి.శ్రీనివాస్, ఆర్టీసీ డిపోలో డీఎం శ్రీనివాస్, పట్టణ సీఐ కార్యాలయంలో సీఐ వెంకట నారాయణ, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ పవన్ గౌడ్, ఏఎంసీ కార్యాలయంలో చైర్‌పర్సన్ అంకు సంధ్యదామలు జాతీయ జెండాను ఎగుర వేశారు. ఆర్మూర్ కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి నసీం సుల్తానా, అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులతో కలిసి పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజేశ్వర్‌రెడ్డి, మాక్లూర్ ఎంపీడీవో కార్యాలయం వద్ద ట్రైనీ కలెక్టర్ సంకేత్‌కుమార్ జాతీయ జెండను ఆవిష్కరించారు. బోధన్‌లో ఏకచక్ర సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాలు చేసిన 101 అడుగుల జాతీయజెండాను ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి స్విచ్ఛాన్ చేసి ఎగురవేశారు. అనంతరం నిర్వహించిన సభలో చరిత్ర పరిశోధకుడు కందకుర్తి యాదవరావు, సంఘ సేవకురాలు గుర్రాల సరోజనమ్మ, తెలుగు వెలుగు సాహితీ వేదిక నంది పురస్కార గ్రహీత గోత్రాల గట్టు నర్సింహులు తదితరులను ఎమ్మెల్యే సన్మానించారు.

టీయూలో వీసీ యాదగిరిరావు..

ఏడో బెటాలియన్‌లో కమాండెంట్ సత్యనారాయణ..

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న బ్రాంచ్ మేనేజర్ గడ్డి ధర్మరాజు

నగరంలోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో మోహన్‌రెడ్డి..

ఇందల్వాయిలో తహసీల్దార్ వెంకట్‌రావు..

ఎమ్మెల్సీ కవిత కార్యాలయంలో తెలంగాణ జాగృతి నాయకులు..

చందూర్‌లో తహసీల్దార్ శాంత..

మాక్లూర్‌లో ట్రైనీ కలెక్టర్ సంకేత్‌కుమార్

డిచ్‌పల్లిలోని తల్లితెలంగాణ విగ్రహం వద్ద బీఆర్ఎస్ నేతలు..

జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి..

రుద్రూర్ మండలం రాయకూర్ పాఠశాలలో..

భీమ్‌గల్‌లో పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండాను వివిష్కరిస్తున్న సీఐ పొన్నం సత్యనారాయణ

పొతంగల్‌లో తహసీల్దార్ గంగాధర్..

మోర్తాడ్ బీఆర్ఎస్ కార్యాలయం వద్ద..

ధర్పల్లిలో తహసీల్దార్ మాలతి..

నవీపేటలో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ వెంకటరమ

కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ వద్ద జెండా వందనం

చీమన్‌పల్లిలో బహుమతులు అందజేస్తున్న మాజీ జడ్పీటీసీ జగన్

ముప్కాల్ కేజీబీవీలో ..

బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో బాలగంగాధర్

సారంగాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థినుల ప్రదర్శన

ఏర్గట్ల పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎస్సై రాము, సిబ్బంది

PUBLIC NOTICE

General Public, Banks and Financial Institutions are here by informed that Sri Agyala Gangadas, S/o. Sri Gangadhar, Age 40 Years, Occ: Gold Smith, R/o. H.No.1-30, Hussain nagar Village, Mandal Sirikonda, Dist. Nizamabad, applicant here in, have approached My client, i.e. MAHINDRA RURAL HOUSING FINANCE LIMITED (MRHFL), Nizamabad Branch for sanction of Housing Loan etc, offering below mentioned schedule of property as collateral security, but they are unable to produce the I link document to their property i.e., Regd. GPA Deed Doc. No. G/700/2009, Dt: 19-06-2009 at SRO Nizamabad executed by Sri Badavath Thirupathi, S/o. Sri Tejya in favour of Smt. Badavath Geni, W/o. Sri Tejya and has been lost by the applicant, applicant complained to Police Department, Government of Telangana through Mee Seva, Dt. 24-01-2025 vide No. 1520240125141713597 2, at SHO Sirikonda.

Therefore, call upon General Public, Banks and Financial Institutions, etc, are having any objections/ charge on the said property, approached relevant documents to the undersigned within **7 days** of this publication, if any objections raised there after will not etertained and My client will proceed with proposed Housing loan by creating charge over the below mentioned property. Further the applicant while obtaining loan intend to offer the certified copies of the same, along with other documents to the MAHINDRA RURAL HOUSING FINANCE LIMITED (MRHFL), Nizamabad Branch.

SCHEDULE PROPERTY

The Open Plot Nos. (5 & 6) (Two Plots), in Sy.No. 395/A, B. of Sirikonda Village Shivar, admeasuring total area: (1789.68) Sq.fts, OR (198.78) Sq.Yds, OR (166.20) Sq.mtrs, Situated at Sirikonda Village and Mandal, District Niza mabad, within the Grampanchayat limits of Sirikonda Village, Regn. Sub. Dist. and Regn. Dist. Nizamabad.

AS BOUNDED BY: North: Road, **South:** Road, **East:** Plot No. (4), **West:** Plot No. (7)

Sd/- K.NAGESH, Advocate
Gayathrinagar, Nizamabad, Cell:9490793139

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.

NT-327012

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అర్హులైన కుటుంబాలకు సంక్షేమ పథకాలు

దోన్‌పాల్ గ్రామంలో లబ్ధిదారులతో కలెక్టర్, అధికారులు

మోర్తాడ్, జనవరి 26: అర్హులైన ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందుతాయని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అన్నారు. మోర్తాడ్ మండలం దోన్‌పాల్ గ్రామంలో ఆదివారం ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, ఆత్మీయభరోసా పథకాలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. జిల్లాలోని 31 రెవెన్యూ మండలాల్లో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసుకుని కొత్తగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమపథకాలను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజాపాలన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి లబ్ధిరులను ఎంపిక చేశామని చెప్పారు. ఆత్మీయ భరోసా లబ్ధిదారులకు ఈనెల 27 నుంచి రూ.6వేలు చొప్పున బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ దశలను అనుసరిస్తూ ప్రభుత్వం నాలుగు విడుతల్లో ఆన్‌లైన్ విధానం ద్వారా రూ.5లక్షల ఆర్థిక సాయం అందిస్తుందని చెప్పారు. అర్హులైన వారికి రేషన్‌కార్డులు మంజూరు చేయడంతోపాటు కుటుంబ సభ్యుల పేర్లు చేర్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో రాజాగౌడ్, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో తిరుమల, ఎంపీవో శ్రీధర్, ఏపీవో ప్రమీల, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముత్యాల రాములు, పర్సదేవన్న తదితరులు పాల్గొన్నారు.

మంజూరు పత్రాలు అందజేత

లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే పోచారం

రుద్రూర్/ డిచ్‌పల్లి/ ధర్పల్లి/ ఇందల్వాయి/ సిరికొండ/ పొతంగల్/ సారంగాపూర్/మోర్తాడ్/భీమ్‌గల్/వేల్పూర్/ ఏర్గట్ల/ ముప్కాల్/ రెంజల్/ బోధన్ రూరల్/మాక్లూర్/ఎడపల్లి, జనవరి 26: రుద్రూర్ మండలంలోని బొప్పాపూర్, వర్ని మండలంలోని మల్లారం గ్రామంలో పలువురికి ప్రభుత్వ సంక్షేమ పథకాల మంజూరు పత్రాలను రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ఆదివారం అందజేశారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని వారు తెలిపారు. బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, తహసీల్దార్ తారాబాయి, ప్రత్యేకాధికారిణి నిర్మల, ఎంపీడీవో సురేశ్‌బాబు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. డిచ్‌పల్లిలోని కమలాపూర్ గ్రామంలో డీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, కోటగిరి మండలం అడ్కాస్‌పల్లి, పొతంగల్ మండలంలోని సోంపూర్‌లో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్, సిరికొండ మండలం చిన్న వాల్గోట్‌లో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ధర్పల్లి మండలంలోని సీతాయిపేట్ గ్రామంలో మండల ప్రత్యేకాధికారి, డీపీవో శ్రీనివాస్, నిజామాబాద్ మండలంలోని మల్కాపూర్(ఏ) గ్రామంలో మండల ప్రత్యేకాధికారి రాజేందర్, ఇందల్వాయి మండలంలోని అన్సాన్‌పల్లిలో తహసీల్దార్ వెంకట్‌రావు, ఎంపీడీవో అనంతరావు ప్రభుత్వ సంక్షేమ పథకాల మంజూరు పత్రాలను అందజేశారు. కమ్మర్‌పల్లి మండలం నాగాపూర్ గ్రామంలో వివిధ పథకాల లబ్ధిదారులకు మార్కెట్‌కమిటీ చైర్మన్ పాలెపునర్సయ్య మంజూరు పత్రాలను అందజేశారు. డీఆర్‌డీవో సాయాగౌడ్, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రాజశ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ సుంకెట బుచ్చన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకెట రవి తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్ మండలంలోని లింగాపూర్‌లో లబ్ధిదారులకు మంజూరు పత్రాలను మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస రాజు, తహసీల్దార్ షబ్బీర్, ఎంపీడీవో సంతోష్ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీవో జావేద్, డిప్యూటీ తహసీల్దార్లు శ్రీనివాస్, అశ్విన్, ఏపీవో నర్సయ్య, సూపరింటెండెంట్ భీమ్‌రావ్ పాల్గొన్నారు. వేల్పూర్ మండలంలోని పోచంపల్లి గ్రామంలో సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేశ్‌రెడ్డి రైతు భరోసా సర్టిఫికెట్లను పలువురికి ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎంపీడీవో బాలకృష్ణ, అధికారులు పాల్గొన్నారు. ఏర్గట్ల మండలంలోని దోంచంద గ్రామంలో మండల ప్రత్యేకాధికారి, డీఎల్‌పీవో శివకృష్ణ అందజేశారు. తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏవో విష్ణువ్, ఎంపీవో శివచరణ్ పాల్గొన్నారు. ముప్కాల్ మండలం వేంపల్లిలో మండల ప్రత్యేకాధికారి స్రవంతి అందజేశారు. వేంపల్లి సొసైటీ చైర్మన్ జక్క రాజేశ్వర్, ఎంపీడీవో నరేశ్ ఆనంద్, తహసీల్దార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ మండలం పేపర్‌మిల్, బోధన్ మండలంలోని లంగ్డాపూర్, ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో మంజూరు పత్రాలను బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి పంపిణీ చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మోబిన్‌ఖాన్, ఎంపీడీవో వెంకటేశ్ జాదవ్, హాజీఖాన్, ఉబేద్‌బేగ్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, కాంగ్రెస్ నాయకుడు గంగాశంకర్ తదితరులు పాల్గొన్నారు. మాక్లూర్ మండలంలోని ముల్లంగి(బీ)లో లబ్ధిదారులకు డీసీసీబీ చైర్మన్ రమేశ్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ సంకేత్‌కుమార్ మంజూరు పత్రాలను అందజేశారు. పీఏసీఎస్ చైర్మన్ బురోల్ల అశోక్, మండల ప్రత్యేకాధికారి ముత్తెన్న, తహసీల్దార్ శేఖర్, ఎంపీవో శ్రీనివాస్, ఏవో పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ కార్యాలయం ప్రారంభం

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

కోటగిరి, జనవరి 26: కోటగిరిలో ఎమ్మార్పీఎస్ కార్యాలయాన్ని పలువురు నాయకులు ఆదివారం ప్రారంభించారు. అంతకుముందు కోటగిరి బస్టాండ్ వద్ద బహిరంగ సభను ఏర్పాటు చేశారు. కళాకారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్‌లో మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించనున్న లక్ష డప్పులు, వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోపు సాయిలు, సోంపూర్ పోచీరాం, హన్మంతు, ఆనంద్, దేగం హన్మంతు, రాము, శ్రీకాంత్, కన్నం శ్రీనివాస్, నగేశ్, విజయ్, డ్రైవర్ సాయిలు, సంజీవ్, గంగారాం, దినేశ్, దావులయ్య, కన్నం సాయిలు, లాలయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతి అందజేత

ధర్పల్లి, జనవరి 26: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివి పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి ధర్పల్లికి చెందిన అతికం శ్రీనివాస్ నగదు బహుమతులను ఆదివారం అందజేశారు. విద్యార్థులను చదువులో ప్రోత్సహించేందుకు నగదును అందజేసినట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'కిడ్స్' ఆధ్వర్యంలో సన్మానం

కోటగిరి, జనవరి 26: కోటగిరి హైస్కూల్ కిడ్స్ సంస్థ ఆధ్వర్యంలో పలువురు పూర్వ విద్యార్థులు జెండా పండుగ సందర్భంగా ఆదివారం మండలంలో వివిధ శాఖల్లో పనిచేసే వారిని సన్మానించారు. అవార్డులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. గోపాలమిత్ర గాయక్‌వాడ్ రాము దంపతులకు శాలువా కప్పి సన్మానించారు.